గెలిచినట్టే అనిపించింది – ఆకల్నీ–వరదరావు హోటల్లో ప్లేటు ఇడ్లీ సాంబారూనూ. మళ్లీ అప్పుడే ఆకలి సత్యం ఇడ్లీ మిథ్యా అయిపోయినట్టుంది. వెంకట్రావుగాడంటూంటాడు నిత్య సత్యాలని. వాట్లో ఆకలి లేదు గావును. ఈ యుద్ధమోటి ప్రాణాలమీదికి అణా ఖరీదుండే ఇడ్లీ సాంబారు బేడ్డఖర్చైంది.

నే కవిత్వముంది. పాటలురాని పాడుతుంటాట్ట. భగ్న ప్రేమికుడని చెప్పుకుంటారు. ఈ చిన్న హాస్టల్లో వీళ్లంత కలిసి సాహిత్య త్రైమాసిక్కమ్మ వేంగజైన్ నడుపుతున్నారు. రావు, మూర్తీను ఎడిటరు చదివేది ఇంటరే అయినా ముచ్చటైన పత్రిక సాధించారు. ప్ర. "ఎడిటరుగారూ దేవుడున్నాడా" జ. "కలదు చాల కలదు" మూర్తి ఏమిటీ దేవుడి gender ఫిరాయిస్తున్నావు అంటే గోరాగారు ప్రతి

చేసుకునేందుకే తికమక పడిపోతుంటాం కదా మామూలుగా. ఆ కాంప్లెక్సుని ముందుగా తట్టుకున్నది వాళ్లే. అంటే అంతకుముందే ఏమెద్రాసునించో వచ్చి, సూట్లు వేసుకు తిరుగుతూ ఇంగ్లీషులోనే కాని మాట్టాడని కుర్రాళ్ల నొదిలేస్తే.

> "Full many a gem of purest ray serene
> The Dark unfathomed caves of ocean bear"

'cave'అనే మాట సముద్ర గర్భానికి వాడతరా సార్. రత్నాలు భూమి మీదుండే గనుల్లో కాని సముద్రం నించి తీసినట్లు వినలేదే సార్.

ఏసిడ్ తగిల్తే బ్లూలిట్మస్ ఎర్రగా మారుతుంది. లిట్మస్ అంటే ఏమిటో అది ఏకారణంగా ఎర్రగా అవుతుందో చెప్పండి.




అయితేం మహారంచిగా ఉంటుంది వరదరావు హోటల్లో. మళ్ళీ ఇప్పుడే. అమీసాలాయనున్నాడు వేంకట్రావూ అండ్‌కోలో. ఊరికే కూచుని పుస్తకాల్తి రగెయ్యటాని కొచ్చాడా అబ్బాయి మా బేరాల కడ్డం. రాక వెళ్ళండాడు: అజానకిరామయ్యగారుంటే ఏదో పుస్తకం చదువుతూ మూలగా చెక్కపెట్టి మీద గంటసేపు కూచున్నా ఏమనడు. రాజస్థాన కథావళి, మాయామయి, భోజ కాళిదాసు కథలు ఒకటేమిటి చాలా పుస్తకాలు అలాగే చదివేడు తను. ఈ సందు చివరుంది హాస్టలు. రాఘవరావు– ఉన్నాడో ఎక్కడికైనా వెళ్లాడో! ఉంటే మాత్రం తన ప్రోగ్రామెలా తీరుతుంది. అతనే స్కాలర్‌షిప్ మీద చదువుకుంటున్నాడయ్యె. వాళ్ళేడు లాల్చి పైజమా ఆయన ఫోర్తు ఔయ్యేట. ఇంటిపేర్లో

ఉపన్యాసం "దేవుడు లేదు" అంటూ మొదలెట్టండం లేదూ అన్నాడు. మూర్తి నల్లటి నలుపు బాగా పొడుగు. రావు తెల్లటి తెలుపు, పొట్టి. ఇద్దరూ కలిమివిరిగిన లేమిలోంచి వచ్చినవాళ్లే. చదువుతున్న లెవలుకీ, వయసుకీ మించి మనిషికింకా అంతుబట్టకుండా ఊరిస్తున్న సృష్టి రహస్యాల గురించి, ప్రకృతి అందని అందాల గురించి తెలిసీ తెలియని ఊహాలు పోతూ తర్కిస్తూ చుట్టూవాళ్లని తికమక పెడుతూ ఉంటారు. వీళ్లనూస్తే లెక్చరర్లకూడా పక్కకెదురే అనిపిస్తుంది. స్కూలు చదువంతా తెలుగులో గడిచి, రాజమండ్రి ఆర్ట్సు కాలేజీలో అడుగెట్టగానే ప్రవాహాల్లో ప్రతీ లెక్చరరు నోట్లోంచి ఒచ్చే లెక్చర్లు అర్థం

గోదారిగట్టుమించి బ్రిడ్జిదాకాను. ఉన్న టైము తక్కువ. ఎల్లుండిలోగా కట్టాలి. లేకపోతే చదువు ఆఖరు. ప్లీడరు నూర్నారాయణగారిదగ్గిర గుమాస్తాగా చేర్చుకుంటానని నాన్నగారికి చెప్పార్ట. ఒచ్చేప్పుడు ఇంట్లో చెప్పనేన్లేదు. ఏదో విధంగా చేరేస్తే నాన్న కూడా మెల్లగా తంటాలుపడి గట్టెక్కిస్తారు. నందోరాజా. భవిష్యతి. గోదారి గట్టు. ఎన్ని సాయంత్రాలు ఇక్కడ కూచుని గోదార్లో నీళ్లూ బ్రిడ్జిమీద రైళ్ళూ చూస్తూ గడిపాం. సాయిబైతేం మనలాగే మాట్లాడతాడు. నాకన్న అతనికే తెలుగు సామెతలు బాగాఒచ్చు. ఇద్దరికీ ఎలా కలిసిందో కాని రాజమండ్రి వచ్చినప్పట్నించి ఒక్క

రోజుకూడా కలిసి తిరక్కుండ ఉండ్లేదు. కొన్నాళ్ళు మెట్కాఫ్ హాస్టల్లో అ రూంలోనే ఉండాల్సొచ్చింది. వాళ్ళకి మిల్లులు న్నాయట.

ఒకరోజు చాకలి బట్ట తేకపోతే తిన్నగా మెయిన్ బజార్లో రెడీమే షాపు కెళ్లి నచ్చినచొక్కా కొనుక్కుని మా బ్బా జాన్ ఎకౌంట్లో వేసుకోమని వచ్చేశాడు అయిదు రూపాయిల ఖరీదు చొక్కా అ క ఈజీగా. ఇంతకీ ఇవాళ అతనూ లేడు ఉ ళ్లో. బాగా వర్షాలు కురిసినట్లున్నాయి పైదేశాల్లో. గోదారి కాఫీరంగులో ఉంది. లంకలు మునిగిపోయాయి. ఇక్కడి గోదా రి అక్కడి గోదారి కాదు. ఇప్పటి గోదా రి అప్పటి గోదావరి కాదు. అక్కడిది పాయ అప్పటిది చిన్న కళ్లకి పెద్దనది. ఈ గోదా రి అఖండ గౌతమి. సముద్రంలాగే ఉంటు . ఒడలు చిన్నవైతేం అటూ యిటూ భుగ్‌భుగ్ అనుకుంటూ డరోతీ స్టీ రుకూత వినపడుతూంది. మొదటిసా ఆదరా బాదరా బొబ్బర్లంకలో బస్సుది గబగబా వచ్చి టిక్కెట్టు తీసుక్కొచున్నా ఇంజను

శాస్త్రా కి అప్పుచెప్పకు బాబూ.

'అలా కాదురా వాడసలే సి. వెంకట రామయ్యంటే పి.వి. రామన్ అంతటివాడు అయిపోతాననుకుంటున్నాడు. వాణ్ణి చెప్పం.'

ఎందుక్కాకూడదురా. చదువు మధ్యలో ఆక్కుండా ఉండాలే కాని- ఇంతకీ ఫిజిక్స్ చదివితే తెలిసేది Heat, Light అనే ఎనర్జీ రూపాలేకాని 'చల్లదనం' అనే రూపంలేదని. చల్లదనం అనేది 'వేడి'కి ఎక్కువ తక్కువలు తెలిపే పదమేను.'

'అయితే చంద్రుడు కిరణాలలో చల్లదనం ప్రసరించడం లేదంటావు. మరైతే ఎందుకు చల్లగా ఉందిప్పుడు'

'సూర్యుడస్తమించడంలో ఎక్కువ ఉష్ణోగ్రతలో వేడి ప్రసరిచడం ఆగిపోయి క్రమంగా వాతావరణం చల్లబడుతూంది.'

'ఒరే బి.ఎ. చదివేవాళ్లకైతే నువ్వు చెప్పొచ్చుకాని నాకు చెప్పు.Heat, Light కూడా energy కదా. సూర్యుడి కాంతి చంద్రుడిమీద పడి అక్కడి నించి తిరిగి భూమిమీదకి పరావర్తనం చెందినకాంతి వెన్నెలని కదా సైన్సు చెబుతూంది. మరయితే అదేమాదిరిగా వేడికూడా పరావర్తనం మూలంగా భూమిని చేరాలికదా. వెన్నెల వేడిగా లేదేం?"

ఇలా ఎన్ని సాయంత్రాలు. ఎని తర్కాలు. ఎన్ని కుస్తీలు. సైన్సు ఎని ద్వారాలు తెరిచింది. ఇంకా ఎని తెరుస్తూంది. మెట్లు ఎక్కగలనా. ఆ దారు వెళ్లగలనా. ప్రకృతి సూత్రాల ముళ విప్పడంలో నేనూ ఓ చెయ్యివేసానని చెపే స్థితికి చేరుకుంటానా. ప్లీడరు గుమాస్తా మిగిలిపోతానా? ఎందుకని నాకీ అవ రావాలి. నాన్న నన్ను ఎందుకు మిగిలిన వా న్నల్లాగా చలాగ్గా చదివించలే పోతున్నారు. ఆయనా కష్టపడతాడే ఒకడొక్క మాడ్చుకునే బతుకుతాడే కొందరికి చాలా సులువుగా ఉంటోంది ఏమిటో మరి. పూర్వజన్మ సుకృత అంటుంది అమ్మ.

రామదాసు గోదారి స్టేషన్ దగ్గి కలిశాడు. కలవుగోలుగా ఉంటాడు విషయం చెపితే తనేం చెయ్యలేకపోయి ఎగతాళి చేసి చిన్నపుచ్చడు. కొంతమం వీళ్లున్నారు స్నేహంగా ఉన్నట్టుంటూనే ఎ గుచ్చుకునేలా మాట్లాడతారు. ప్రకాశం సూర్నారాయణంటున్నాడు చూడనట్టు నటిస్తూ "స్తోమతుంటే కాలేజీలో చే జల్సాగా ఖర్చు పెట్టుకుంటూ లైఫ్ ఎంజాయ్ చెయ్యాలి గాని వాళ్లని, వీళ్లని

# మరచిన జ్ఞాపకాలు

నందివాడ భీమారావు కథ



హౌార్లో నడిపేవాడికి చక్రం ప్పేవాడికి సరంగుకీ సంభాషణ, "గోహె" 'స్టాపో' అర్థంమే కాలేదు. గోదావరి ఒ ష్టున టైం తెలియకుండా గడిచిపోయింది.

ఆరోజు ఇసికలో ద్దుపోయి వెన్నెలోచ్చేశాక- వెన్నెల చల్లగా హాయిగా ఉంది. 'సాయంకాలే వనాం సైకతే చంద్రికాయాం-' 'చంద్రుణ్ణి తకిరణు ఉంటారు కదా! చల్లదనం కిరణా ంటాయా ఏరా సైంటిస్టూ.

'చక్కటి సాయంత్రాన్ని ంత్రాలకి

"గట్టి ప్రశ్నే వేశావురా. కొంచెం ఆలోచిద్దాం. బహుశా చంద్రుడిని తాకిన వేడికిరణాలు చాలమటుకు చంద్రమండ లాన్ని వేడిక్కించడంలో శక్తిని కోల్పోతా యేమో.'

'ఆస్థితి కాంతి కిరణాలకి లేదా.'

'సూర్యకాంతి కూడా చాలా తగ్గి కదా వెన్నెలగా మన్ని చేరుతూంది. బహుశా Absorption, Radiation వల్ల శక్తి తగ్గడం కాంతికంటే వేడికి ఎక్కువయ్యుండాలి.'

'ఈసైన్సు చదువుకున్న వాళ్ళు ప్రకృతిలో ఉన్న సౌందర్యాన్నిAnalysis చేసి చెడకొడుతున్నారు. వెధవ ఇంటర్మీడియేట్ చదివేకంక కూడా తనే పెద్ద సైటింస్ట నుకోడం

దేబిరించి కాలేజి ఫీజు కట్టి చదవడా కెందుకొస్తారో అర్థం కాదు" ప్రకాశమన్నాడ కదా "ఎవరికైనా చదువుకుంటే మంచుద్యోగం వొస్తే పైకి రావచ్చని ఉంటుందికదూ". "అ వీళ్ల మొఖం. ఎప్పుడో గొప్పవాళ్ళై పోయి మేం చిన్నప్పుడు లాంతరు స్తంభాల దగ్గిర చదువుకున్నామని చెప్పుకుందామని ఆశ ఎవడి తాహతుకి తగిన ఆశలు వాళ్ళ పెట్టుకొవాలి కాని- ఏ స్కూల్ ఫైనలు కాంగానే ఏ షావుకారిదగ్గిరో గుమస్తాగా చేరితే

వీళ్ళ ముష్టిబతుకులకి చాలదా"!

ఇంతకీ రామదాసు అల కాదు. ఆప్యాయతగా మాట్లాడ్తాడు. ఆరు వందలకి అయిదు వందలవది మార్కులు తెచ్చుకున్న నీకు పెద్ద చదువులు లేకపోతే ఇంకెవళ్ళకయ్యా అన్నాడు. ఖంగారు పడకు. ఏదోవిధంగా సర్దుబాటవుతుందిలే అని వహాబ్ సోమవారందాకా రాటంలేదు వేరే ఎవర్నేనా అడుగుదామని చెప్పాడు.

'విద్యయను దివ్య ధనం ఖిలార్థి కోటకిన్
పూర్తిగ నిచ్చినన్ బెరుగు బోదు యుగాంతపు వేళనైన
భూ భర్తలు తద్ధనాధికుల పట్టున గర్వము మాను టొప్పుగున్"

భర్తృహరి బాగానే చెప్పాడు. కాని ఆ విద్య అనే ధనం చేకూర్చుకోడానిక్కూడా ముందు మామూలు డబ్బు ముడుపు కావాలి కదా. ఆ సరుకు లోపించిన నాలాటివాడు ముందు ఆ విద్య ఎలా సంపాయించాలి. అది ఉన్నవాళ్లని ఆశ్రయించడమే నా మార్గం. విద్యావంతుడవడానికి ధనవంతుణ్ణా శ్రయించడం తప్పనిసరైనప్పుడు విద్య సంపాయించాక నాదగ్గరున్నది నీ దగ్గిరున్న దానికంటే ఎన్నో రెట్లు విలువైందంటే అపసవ్యంగా ఉండదూ. అందుకేనేమో వేమన

'కులము నల్లువారు గోత్రమ్మును వారు
విద్యచేత విర్రవీగువారు
కాసుకలుగు వాని బానిస కొడుకులు"

అన్నాడు. ఇద్దరు మహాపురుషులు రెండు విధాలుగా చెప్పారు. ఏది నికరం.

'వెంకట్రావుయ్యా ఏవిటి తలంచుకుని వెళ్లిపోతున్నావు ఏవైనా ఫార్ములలు, సూత్రాలూ బుర్రలో తిరుగాడుతున్నాయా'

'ఏ నువ్వా జోగయ్యా. ఏంలేదులే మనసు బాగుండక పరధ్యానంలో ఉన్నాను.'

"ఏవిటి విశేషం. నువ్వు క్లాసు కెప్పుడొస్తావా అని చూస్తున్నాను. నువ్వు లేకపోతే క్లాసు డల్‌గా ఉంటుంది. సి. యస్ గారు కూడా అటూ యిటూ చూస్తారు నువ్వు రాలేదే అని. మధ్య మధ్య నీ ప్రశ్నల్లేకపోతే ఆయన లెక్చరు అంత గ్రాండ్‌గా ఉన్నట్టని పించదు.'

'సి.యస్ గారు మహా మేధావి కదోయి. మన ఎత్తుకి మించిన ఎన్ని శాస్త్ర విషయాలో చెప్పి మన్ని సైంటిఫిక్ థీరీస్ గురించి చర్చల్లో దింపుతారు."

'మళ్ళీ రోజూ చూసే మామూలు సంగతిని కొత్త తరహాగా చూడ్డం నేర్పుతారు. ఆరోజు మాడు గ్లాసుడు నీళ్లలో పంచదార వేసి ఏం జరిగిందని అడిగారు. మనం అందరం పంచదార నీళ్లల్లో కరిగిందని చెప్పాం. నీళ్ళు పంచదారలో కరిగాయని ఎందకనకూడదన్నారు. మనమంతా "But the sugar has disappeared" అన్నాం ఆయన నవ్వుతూ"So too the water" అన్నారు."

ఇంతకీ పాఠాలైపోతున్నాయన్న మాట. నేనింకా ఇప్పటికి ఫీజు కట్టలేదు. అసలు చదువు సాగుతుందో ఇంతటితో "మాధవా ఇకరథమ్మును మరలనిమ్ము" అనాలో తెలియటంలేదు.

"అదేం మాట నువ్వు చదవకపోతే కాలేజికే పరువు తక్కువ. చూడు నేన్నీకు సాయం చేసేటంత తాహతున్నవాణ్ణికాదు గాని స్కాలర్‌షిప్ డబ్బిచ్చారు. నేను పుస్తకాలు కొందామని బయల్దేరాను. నువ్వు దీంతో ఫీజు కట్టి చేరిపో".

"మరినీపుస్తకాలూ"

"ఇద్దరం కలిసి సెకండుహాండు పుస్తకాలు కొందాం. వహాబైనా ఎవరైనా నీకుసర్దితే నాడబ్బు నాకిచ్చేద్దుగానిలే..

అలా సాగింది చదువు. ఇద్దరు సిల్కు చొక్కాలవాళ్లూ, కాబూలీ చెప్పుల వాళ్లూ, స్పెన్సరు కాఫీలవాళ్ళూ ముట్టుకుంటే అంటుకుంటుందని దూరంగా ఉన్నప్పుడు, చెప్పులేసుకోని జోగయ్య, రెండే రెండు చొక్కాలు ఉతుక్కు తొడుక్కునే జోగయ్య మన్త్రకాలు కొనుక్కోడం వాయిదావేసి తన స్కాలర్‌షిప్ డబ్బుతో నా చదువు ఆగిపోకుండా అడ్డం పడ్డాడు.

వహాబొచ్చాడు. కలిసుండేందుకు రూమ్ తీసుకున్నాడు. నాన్నగారితో మాట్లాడానికి ఊరొచ్చి, కాలేజీ ఫస్టొచ్చే అబ్బాయిని మాన్పించొద్దనీ, తనకి వీలయినంత చూసుకుంటాననీ చెప్పి తలకిమించిన బరువుకి ఆయన్ని ఒప్పించాడు. డబ్బున్నవాళ్లని చూస్తే తనకి తగని అసూయగా ఉంటుందే. మరి తన కొచ్చే మంచి మార్కులకి వహాబ్, జోగయ్య, రామదాసులాంటి వాళ్ళకి అసూయ లేదేం. ఎందుకింత తనమీద అభిమానం వాళ్లకి. కొందరికి డబ్బుంటుంది. కొందరికి అందముంటుంది. కొందరికి హోదా ఉంటుంది. కొందరికి తెలివుంటుంది. అయితే ఇవన్నీ ఒకేరకం లక్షణాలా. మనిషికి స్వతహాగా ఉండేవేనా? దేవుడు అలా రకరకాలుగా పుట్టిస్తాడా. దేవుడికందరం సమానమే కదా. తెలివి అందం రకరకాలుగా ఇచ్చినట్టే, డబ్బు కొందరికి పుష్కలంగాను, కొందరికి చాలీ చాలకుండా ఇస్తాడని నమ్మబుద్ధవడంలేదు. ఇందులో మనుషుమల్లేసిన తిరకాసేదో ఉంది. ప్రస్తుతానికి అంతుబట్టటంలేదు.

రోజులు గడుస్తున్నాయి. "ప్రకాశం



ప్రభుత్వం పడిపోయిందంటే ప్రజా ప్రభుత్వం పడిపోయిందన్నమాట" అని గర్జించిన ఆంధ్రకేసరి వెనక్కి మళ్లారు. అర్ధరాత్రి స్వతంత్రం వచ్చింది. ఇంకందరికీ ప్రదువులే. అందరికీ ఉద్యోగాలే. 'మాదీ స్వతంత్రదేశం. మాదీ స్వతంత్రజాతి'. జనవరి ప ఫ్పై"The light has gone out of our live But the Light that show on our live was no ordinary light" ప్రధానమంత్రి రుద్ధ కంఠంతో రేడియోలో. "ఎవరు చంపింది" వహాబ్ పాలిపోయిన ముఖంతో. 'నాథూరామ్ వినాయక్‌గాడ్సే" వహాబ్ గా పీల్చి ఒదిలాడు. చెయ్యిపట్టుకుని రోడ్డుమీదకి కదిలాం. మాటల్లేని సంభాషణలో మూడుగంటలు నడక.

కాలేజీ వరండాలో చేరారందరూ.

"అహింస, సత్యాల మార్గం విడవకుండా, దేశంకోసం ప్రాణాలిచ్చేరు గాంధీగారు."

"ఆయనే హింసకి బలవ్వడం ఆయన అహింసావాదానికి దెబ్బ కదా!"

"ఎలా? ఆయనేం హింసని హింసతో ప్రతిఘటించలేదుగా"

వహాబ్, ఎప్పుడు నవ్వుతూ చర్చలకు దూరంగా ఉండే వహాబ్ కలగ చేసుకున్నాడు. "గాంధీగారు అహింస దీక్ష వదలకుండానే స్వతంత్రం సంపాదించారు కదా"!

నేను అందుకున్నాను.

"హిస్టరీలో ఏ ముఖ్యమైన ఘటనా హింస సపోర్టు లేకుండా జరగలేదు. రాజ్యాలు ఏలినా, మతాలు స్థాపించినా రక్తపాతం జరుగుతూనే వచ్చింది ఒక వ్యక్తి తన మటుక్కు తాను అహింస బరిగీసుక్కూచోవచ్చు. అతడు మహాత్ముడైతే అతని వెనక వేలమంది అదే దారిలో వెళ్లొచ్చు. కాని చివరికేమైందో చూడండి."

సూర్యానారాయణ తక్కున "వెంకట్రామయ్యా ఆ వహాబ్ నీ చేతికింద నీళ్లు తాగేవాడివి నీకు అతనన్న మాటలు కాదండానికి ఎన్ని గుండెలు? నీ పరిస్థితికి సిగ్గుపడి అణిగి పడుండాలి. ందిపోయి తెగసిలుగుతున్నావు" అన్నాడు.

వహాబ్ "అదేమిటి అలా అంటావు. అందర్లానే తన అభిప్రాయం చెప్పాడు. అలా insulting గా మాట్లాడకు."

తనలో ఒన్తున్న ఆవేశాన్ని అదుపులో పెట్టి తాపీగానే సమాధానమిచ్చా 'సూర్యానారాయణా నీకు డబ్బుంది. నాకు లేదు. లేకపోడం పాపమనిగాని నేరమని గాని నాకనిపించలేదు ఎప్పుడూను. నీ చదువు పూర్తిచేస్తే నేను తప్పకుండా పెద్ద సైంటిస్టునవుతాను. అది కోరదగిన ఫలితమనుకున్నపుడు, దానిక్కావల్సిన సాయం ఎక్కడ వీలైతే అక్కడ తీసుకోడం ఎందుకు సిగ్గుపడాల్సిన విషయమౌతుంది. మన మతాలన్నీ పరోపకారం పుణ్యమంటున్నాయి. మరి ఉపకారం చేసేవాళ్లున్నప్పుడు ఉపకారం పొందేవాళ్ళూ ఉండాలిగా. మతాలు మంచిపనిగా బోధించే ఇలాంటి విషయంలో చేసేవాళ్లకి ఆ ఉపకారం పొందేవాళ్ళకి సిగ్గుపడడం లక్షణమయితే ఇంక అందులో మంచితనం, పుణ్యాలు ఏమి మిగులుతాయి. సుహృదయంలో ఉపకారం చేసేవాడికి సహృదయంతో accept చేసేవాడు ఏ విధంగా తక్కువవాడుకాదు. నేను వహాబ్‌తో, జోగయ్యతో సమానుణ్ణి. నీకన్న అధికుణ్ణి నీలో ఇచ్చేగుణంలేదు. పొందాల్సొస్తే ము భస్తావ్."

కొందరు మొహం ముడుచుకు దూరమెళ్లారు. కొందరు చప్పట్లు కొట్టారు వహాబ్ చిన్నగా నవ్వుతూ నిలబడ్డాడు. కా ఎడంగా నిలబడ్డ రావూ మూర్తి వచ్చి con gratulateచేశారు. మూర్తి అన్నాడు. "మన ఇంకా చదవాలోయ్. నీతిశాస్త్రాలూ, అర్థ శాస్త్రాలూ తిరగ రాస్తున్నార్ట. తనకున్న మరోడికి పంచడం నీతి, అన్న దగ్గర్నుం అందరం అందరికీ సరిపడేట్టుగా పం స్థితికి నయాన్నో భయాన్నో సంఘాని నడిపించాలంటున్నారు. ప్రస్తుతం ఉన విషమ పరిస్థితి మనుషులే పవరున మనుషులే కలిపించార్ట. ఇదే సహజ పరిస్థితి అని మనం accept చెయ్యక్కర్లేదు మన scinceని Analysisని ఉపక క్కూడా మళ్ళిద్దాం"

* * *




ఊపిరి

వున్నారు. ఇంతలో అతను లేచిపోతూ అన్నాడు.

"అపూర్వ కళాఖండాన్ని అలాంటి వాడే సృష్టించగలడు. ఇది నిజం."

నిరంజనమూర్తి చివరిమాటలివే. అతను వెళ్లిపోయాక కాస్సేపు కాలమే ఆగిపోయినట్లు అతని నిలబడిపోయిన కళ్ల గురించి నలుగురూ అనుకున్నారు.

"అవి యెరుపెక్కి పోయాయి కదూ?' అని సుజాత అంటే

"అబ్బే! అవివెన్నెలంత ప్రశాంతంగావున్నయ్" అని రవి.

"నవ్వినట్లు కనిపించాడు" అంది అలివేలు.

"నాకు కన్నీటి కదలిక కనిపించింది" అన్నాడు గోవిందరావు.

అతని వూపిరి గురించి అంతవరకూ ఆలోచిస్తున్న నలుగురిలో చప్పున రవి అన్నాడు

"నాన్నగారూ! నిజంగా మీరు మన యింటికి గొప్పవాడిని తెచ్చారు."

ముగ్గురి దృష్టి రవివేపు మళ్లింది.

"అతను సోక్రటీస్ అంత గొప్పవాడు" అన్నాడు రవి.